




## టీహెచ్‌డబ్ల్యూఓస్ ఫోరమ్ ఆధ్వర్యంలో

# ప్రముఖులకు శుభాకాంక్షలు

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

నూతన సంవత్సరం సందర్భంగా తెలంగాణ వసతి గృహ సంక్షేమ అధికారుల ఫోరం (టీహెచ్ డబ్ల్యూఓస్ ఫోరమ్), ఖమ్మం జిల్లా తరపున రాష్ట్ర రవాణా శాఖ మాత్యులు పువ్వాడ అజయ్ కుమార్‌ని, ఎమ్మెల్సీ తాత మధు, జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్, పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్.వారియర్‌ని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియ జేయడం జరిగింది.



అదేవిధంగా షెడ్యూల్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు కస్తాల సత్యనారాయణ, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ జ్యోతి, గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు కృష్ణనాయక్‌ని, మర్యాదపూర్వకంగా కలిసి స్వీట్స్ తినిపించి, నోటు పుస్తకాలు గిఫ్ట్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీహెచ్‌డ బ్ల్యూఓస్ ఫోరవమ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు కే.రుక్మారావు, కార్యదర్శి ఎన్ నాగేశ్వ రరావు, అసోసి యేట్ అధ్యక్షులు, ఎం వీరయ్య, కోశాధికారి కే.తిరుపతి రావు, టీఎన్జీవోస్ రూరల్ యూనిట్ అధ్యక్షుడు ఎస్ వెంకటరెడ్డి, వైరా యూనిట్ అధ్యక్షురాలు ఎంఎన్ఎస్ స్వప్న, సత్తుపల్లి యూనిట్ కార్యదర్శి సిహెచ్.కృష్ణ, టీహెచ్ డబ్ల్యూఓస్ ఫోరం ఉపాధ్యక్షులు కే.వీరభద్రరావు, కల్చరల్ సెక్రటరీ ఎన్ విజయ, ఈసీ మెంబర్ బి.నాగరాజు, హెచ్‌ఓ డబ్ల్యూఓస్ బి.వేంకటేశ్వర్లు, టి.స్టాలిన్, సుజాత, కృష్ణ జి.కరుణాకర్, సీహెచ్ నాగమణి, పులన్ దేవి, ఎస్‌డీ అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రిబాయి జయంతి

**ఖమ్మం, కెరటం న్యూస్**

భారతీయ సంఘ సంస్కర్త, మొట్ట మొదటి మహిళా ఉపాధ్యా యురాలు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ప్రభుత్వ ఎస్సీ బాలుర వసతిగృహం (బి) ఖమ్మం, నందు వసతి గృహ సంక్షేమ అధికారి కోటపాటి రుక్మారావు ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే 192వ. జయంతి వేడుకలను. ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఎస్సీ బాలుర వసతిగృహం (బి) ఖమ్మం, నందు వసతి గృహ సంక్షేమ అధికారి కోటపాటి రుక్మారావు మాట్లాడుతూ ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యా యురాలుగా, రచయిత్రిగా, కుల మత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ స్వరూపిణి. అని. ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన ఆమె మొట్టమొదట బాలికల పాఠశాలను స్థాపించారని అన్నారు. కుల వ్యవస్థకు. పితృస్వామ్యానికి వ్యతిరేకంగా శూద్రుల అస్పృశ్యుల మహిళల సకల హక్కుల కోసం. పోరాటం చేయటం. తమ సామాజిక బాధ్యతగా భావించి. నూతన వ్యవస్థ కోసం ప్రాణాన్ని సైతం ఫణంగా పెట్టి సమిష్టిగా పోరాటం చేశారని గుర్తుచేశారు. ఆధునిక భారతదేశంలో స్త్రీల విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణిగా గుర్తింపు పొందారని సావిత్రిబాయి



పూలేను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని. సావిత్రిబాయి చేసిన సామాజిక సేవలు భావితరాలకు ఆదర్శ నీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో నాలుగో తరగతి సిబ్బంది మాన్సింగ్, వెంకన్న, నరేష్, తదితరులు పాల్గొన్నారు.